విజేతలు సెయింట్ ఆన్స్ విద్యాసంస్థలు

'ఈనాడు' ఛాంపియన్‌షిప్ జూనియర్స్, సీనియర్స్‌లోనూ జయకేతనం

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే

'ఈనాడు' ఆధ్వర్యంలో పది రోజులుగా ఎంతో ఉత్సాహంగా జరుగుతున్న ఈఎస్ఎల్ క్రీడా సంబరం శుక్రవారంతో ముగిసింది. క్రికెట్ సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ సెయింట్ ఆన్స్ విద్యా సంస్థల జట్లు జయకేతనం ఎగురవేశాయి. జిల్లా స్థాయి పోటీల్లో వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనబర్చిన జట్లు రీజనల్ స్థాయి పోటీల్లో పాల్గొంటాయి. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, 100, 200 మీటర్ల పరుగు, చెస్ పోటీల్లో క్రీడాకారులు తలపడ్డారు. కళ్లం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల క్రీడా మైదానాల్లో పోటీలు జరిగాయి. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ ఫైనల్స్ కళ్లం ఇంజినీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో జరిగాయి.

Aster Ramesh HOSPITALS We'll Treat You Well

ఏడు ఓవర్లలోనే లక్ష్య ఛేదన

జూనియర్స్ విభాగంలో సెయింట్ ఆన్స్ పాలిటెక్నిక్ కళాశాల(చీరాల)-ఏఎం రెడ్డి జూనియర్ కళాశాల(నరసరావుపేట) క్రికెట్ జట్ల మధ్య శుక్రవారం ఫైనల్స్ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన సెయింట్ ఆన్స్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఏఎంఆర్ జట్టు 5 వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది. తర్వాత బరిలోకి దిగిన సెయింట్స్ ఆన్స్ జట్టు ఓపెనర్లు ఒంటి చేత్తో జట్టుకు విజయాన్ని అందించారు. తరుణ్ 45 పరుగులు చేశారు. ఏడు ఓవర్లలోనే 84 పరుగులు చేసి 10 వికెట్ల తేడాతో సెయింట్ ఆన్స్ జట్టు ఘన విజయం సాధించింది. ఏఎం రెడ్డి కళాశాల జట్టు రన్నర్‌గా నిలిచింది.

200 మీటర్ల పురుషుల పరుగు పందెం విజేతలు మారుతి (ప్రథమ), చైతన్య(ద్వితీయ), లక్ష్మీనారాయణ(తృతీయ)లతో అతిథులు

చెస్ విజేత జబేర్ అహ్మద్‌కు బహుమతి అందజేస్తున్న ఆస్టర్ రమేష్ ఆసుపత్రి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాయపాటి మమత, పక్కన 'ఈనాడు' గుంటూరు యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశులు, కోయ సుబ్బారావు, ఎస్పీ సతీష్‌కుమార్, మోహన్‌రెడ్డి, బీఎస్‌బీ రెడ్డి

100 మీటర్ల మహిళల పరుగు పందెంలో విజేతలు పర్విన్ (ప్రథమ), అనుష్య(ద్వితీయ), సౌమ్య(తృతీయ)

నిప్పులు చెరిగిన బౌలర్లు

సీనియర్స్ విభాగంలో సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల (చీరాల)-జేబీఆర్ డిగ్రీ కళాశాల (నరసరావుపేట) జట్ల మధ్య ఫైనల్స్ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన జేబీఆర్ డిగ్రీ కళాశాల జట్టు 9 వికెట్లు కోల్పోయి 32 పరుగులే చేసింది. విజయ లక్ష్యం చాలా తక్కువ ఉండడంతో సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ జట్టు 4 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 34 పరుగులు చేసి 9 వికెట్లతో ఘన విజయం సాధించింది. జేబీఆర్ డిగ్రీ కళాశాల జట్టు రన్నర్‌గా నిలిచింది.

నితీష్‌రెడ్డి వలే క్రీడాకారులు రాణించాలి

కష్టపడితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని ఎస్పీ సతీష్‌కుమార్ సూచించారు. కళ్లం ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఇటీవల క్రికెట్‌లో ప్రతిభ కనబర్చిన నితీష్‌రెడ్డి వలే క్రీడాకారులు రాణించి సామర్థ్యాన్ని నిరూపించుకోవాలన్నారు. ఇదే ఉత్సాహాన్ని రాబోయే పోటీల్లోనూ చూపి మరిన్ని విజయాలు సాధించాలన్నారు. యువత గంజాయి, ఆల్కహాల్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ఫిట్‌నెస్ అందరి జీవితంలో భాగం కావాలన్నారు. ఆస్టర్ రమేష్ ఆసుపత్రి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాయపాటి మమత మాట్లాడుతూ చాలా సంవత్సరాలు క్రీడలు ఆడానని, క్రీడల్లో రాణించాలంటే కష్టపడాల్సిందేనన్నారు. రెండు గంటలు చదువుకొని, రెండు గంటలు ఆటలకు కేటాయించాలని, అప్పుడే రెండింటిలోనూ రాణిస్తారన్నారు. కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ కోయ సుబ్బారావు, కళ్లం ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ బీఎస్‌బీ రెడ్డి, 'ఈనాడు' గుంటూరు యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశులు విజేతలకు పతకాలు, ట్రోఫీలు అందజేశారు.

100 మీటర్ల పురుషుల పరుగు పందెంలో విజేతలు శ్రీనివాస్ (ప్రథమ), మారుతి (ద్వితీయ), సుమంత్ (తృతీయ)

వివిధ క్రీడాంశాల్లో విజేతలు వీరే..

- కబడ్డీ ఫైనల్స్ మ్యాచ్‌లో స్కాలర్స్ జూనియర్ కళాశాల జట్టు విన్నర్‌గా, వాగ్దేవి జూనియర్ కళాశాల జట్టు రన్నర్‌గా నిలిచింది.
- వాలీబాల్ ఫైనల్స్ మ్యాచ్‌లో వాగ్దేవి జూనియర్ కళాశాల జట్టు విన్నర్‌గా, టీజేపీఎస్ కళాశాల జట్టు రన్నర్‌గా నిలిచింది.
- 100 మీటర్ల పరుగు పందెం పోటీల్లో బాలుర విభాగంలో జి.శ్రీనివాస్(వాగ్దేవి కళాశాల) ప్రథమ, మారుతి (వాగ్దేవి కళాశాల) ద్వితీయ, సుమంత్ (హిందూ కళాశాల) తృతీయ స్థానాలు సాధించారు.
- 100 మీటర్ల పరుగు పందెం పోటీల్లో బాలికల విభాగంలో పర్విన్(టీజేపీఎస్ కళాశాల) ప్రథమ, అనూష్య (వాగ్దేవి కళాశాల) ద్వితీయ, సౌమ్య(వాగ్దేవి కళాశాల) తృతీయ స్థానాలు పొందించారు.
- 200 మీటర్ల పరుగు పందెం పోటీల్లో బాలుర విభాగంలో మారుతి (వాగ్దేవి కళాశాల) ప్రథమ, చైతన్య (హిందూ కళాశాల) ద్వితీయ, లక్ష్మీనారాయణ (వాగ్దేవి కళాశాల) తృతీయ స్థానాలు పొందారు.
- 200 మీటర్ల పరుగు పందెం పోటీల్లో బాలికల విభాగంలో పర్విన్ (టీజేపీఎస్) ప్రథమ, తిరుపతమ్మ(వాగ్దేవి) ద్వితీయ, సౌమ్య (వాగ్దేవి) తృతీయ స్థానాలు పొందారు.
- చెస్‌లో షేక్ జబేర్ అహ్మద్ (ఏపీఆర్ ఉర్దూ జూనియర్ కళాశాల) విన్నర్‌గా, అలీషేక్(మోడ్రన్ జూనియర్ కళాశాల) రన్నర్‌గా నిలిచారు.
- బ్యాడ్మింటన్ పోటీల్లో విన్నర్‌గా డి.శ్రీనివాసరావు(నవోదయ), రన్నర్‌గా జీవన్(ప్రభుత్వ జూనియర్ కళాశాల, వినుకొండ) నిలిచారు.

200 మీటర్ల మహిళల పరుగు పందెంలో విజేతలు పర్విన్(ప్రథమ), తిరుపతమ్మ(ద్వితీయ), సౌమ్య(తృతీయ)లతో అతిథులు

బ్యాడ్మింటన్‌లో విజేత శ్రీనివాసరావు, రన్నర్ జీవన్‌లకు ట్రోఫీలు అందజేస్తూ..

వాలీబాల్ విజేత వాగ్దేవి కళాశాల జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న అతిథులు

కబడ్డీ విజేత స్కాలర్ కళాశాల జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్, పక్కన మమత, అతిథులు

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి దుర్మరణం

మేదరమెట్ల, న్యూస్‌టుడే: జె.పంగులూరు మండలం రేణింగివరంలో మెడికల్ దుకాణం నిర్వహించే అన్నపురెడ్డి హరికృష్ణ(29) ద్విచక్రవాహనంపై మేదరమెట్ల నుంచి శుక్రవారం స్వగ్రామం వెళ్తున్నాడు. కొరిశపాడు సమీపంలో జాతీయరహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. హరికృష్ణ తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీసు, గుంటూరు

నోటిఫికేషన్

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్ గుంటూరు వారు గుంటూరు, బాపట్ల, పల్నాడు, వైఎస్ఆర్ కడప, నంద్యాల, తిరుపతి జిల్లాలలో (02 పోస్టులు) కాంట్రాక్టు ప్రాతిపదికన బిజినెస్ కరస్పాండెంట్ సూపర్‌వైజర్‌ను నియమించుట కొరకు దరఖాస్తులను ఆహ్వానించడమైనది. దరఖాస్తులను సమర్పించుటకు చివరి తేది: 24.01.2025. దరఖాస్తు ఫారం, ఎంపిక ప్రక్రియ మరియు నిబంధనల కొరకు బ్యాంక్ వెబ్‌సైట్ www.centralbankofindia.co.in లో 'రిక్రూట్‌మెంట్'ను సందర్శించండి.
సం/- రీజనల్ హెడ్

సృజన చాటి.. శాస్త్రవేత్తలుగా ఎదగండి

జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

ఉపాధ్యాయుల విభాగంలో ప్రథమ బహుమతి అందుకున్న గణపవరం జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని సుధారాణి

వ్యక్తిగత విభాగంలో డీఈవో పురుషోత్తం నుంచి ప్రథమ బహుమతి తీసుకుంటున్న నరసాయపాలెం విద్యార్థిని ప్రత్యూష

విద్యార్థులు రూపొందించిన నమూనాలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ, డీఈవో, ఉపాధ్యాయులు

బాపట్ల, న్యూస్‌టుడే: విద్యార్థులు పరిశోధన నైపుణ్యాలు పెంపొందించుకుని భావి శాస్త్రవేత్తలుగా ఎదిగి విజయాలు సాధించాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. పురపాలక ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు ఆసక్తిగా తిలకించారు. ఆయా నమూనాల పనితీరు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, పరిశోధనాశక్తిని వెలికితీసి ప్రోత్సహించే లక్ష్యంతో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వీటి వల్ల విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం, మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ సేవ చేయాలన్నారు.

బృంద విభాగంలో మొదటి బహుమతి అందుకుంటున్న మక్కెనవారిపాలెం విద్యార్థి

రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపిక

డీఈవో పురుషోత్తం మాట్లాడుతూ వ్యక్తిగత విభాగంలో బాపట్ల మండలం నరసాయపాలెం బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయం విద్యార్థిని ప్రత్యూష ప్రదర్శించిన స్మార్ట్ అండ్ అగ్రికల్చర్ నమూనాకు ప్రథమ బహుమతి లభించిందన్నారు. అద్దంకి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల విద్యార్థిని లావణ్య ప్రదర్శించిన ట్రిగ్నోమెట్రిక్ పార్క్ ప్రాజెక్టు నమూనా ద్వితీయ బహుమతి సాధించిందన్నారు. సమూహ విభాగంలో సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలేనికి చెందిన సీహెచ్ సాయిరామ్ ధీరజ్, కె.వెంకటేష్ ప్రదర్శించిన బహుళ ప్రయోజనకర వ్యవసాయ యంత్రానికి ప్రథమ, చెరుకుపల్లి మండలం కావూరు సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎస్.మౌనిక, ఎస్కే అక్షయ ప్రదర్శించిన జియో బోర్డ్‌ట్రిప్స్ ఆఫ్ యాంగిల్స్ ప్రాజెక్టు నమూనా ద్వితీయ బహుమతి సాధించినట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ప్రదర్శనలో కర్లపాలెం మండలం గణపవరం జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని సుధారాణి ప్రదర్శించిన గ్రీన్ డ్రైవర్ నమూనా ప్రథమ, బాపట్ల మండలం నరసాయపాలెం బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయ ఉపాధ్యాయిని కె.స్వరూప ప్రదర్శించిన గ్రావిటీ బ్యాటరీ నమూనా రెండో బహుమతి పొందాయి. జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన వారి ప్రాజెక్టుల నమూనాలను విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక చేసినట్లు తెలిపారు. సమగ్ర శిక్ష ప్రాజెక్టు అదనపు సమన్వయకర్త ఎం.నాగిరెడ్డి, ఉప విద్యాశాఖాధికారులు ఎ.శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వర్లు, ఎంఈవోలు ఎస్.నిరంజన్, డి.ప్రసాదరావు, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాధిక్, హెచ్ఎం రాజశ్రీ, సమన్వయకర్తలు ఎ.శ్రీనివాసరావు, పి.భానుచంద్ర, వై.వై.రావు, సికిందర్ మీర్జాన్ తదితరులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 91699 22299.

BUSINESS OFFER

Good బిజినెస్ ఆఫర్, దేశీమార్ట్ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఫ్రాంఛైజీలు, ఇన్వెస్టర్స్ వెంటనే బుక్ చేసుకోండి. ✆ 93911 30178, 93980 97131.

FOR SALE

గుంటూరులో మంచి కండిషన్‌లో ఉన్న టిఫిన్ హోటల్ ఫుల్ ఎక్విప్‌మెంట్ అమ్మబడును. ✆ 90309 96789.

REAL ESTATE

GENERAL

రాజా రామకృష్ణ వెంచర్ వద్ద CRDA ప్లాట్లు గజం 21000/- అమరావతి ఫేస్‌లో మెట్రోకు దగ్గర గజం 14000/-, తాడికొండలో గజం 4200/-, ముక్కమల్లో 30 లక్షలు 15 సెంట్లు అమ్మకం. 96035 30555.

FLAT FOR SALE

BRODIPET

2 BHK Apartment for Sale-1st Floor -No Car Parking- Centrally located-2/18 Brodipet-FF-1, 1st Floor, Narayanadri Apartments, Guntur-Vegetarians Please-Brokers excuse please - Price negotiable after visit by Buyer only. Contact Seetharamaiah: 90633 13022.

INNER RING ROAD

పక్కా వివాస్ ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర గేటు ఉన్న అత్యంత నాణ్యతతో గెస్ట్ & వాచ్ కాంపౌండ్ 2BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 42 లక్షలు. ✆ 9848110543, 8885566006.

PLOT FOR SALE

AMARAVATHI ROAD

రాజధాని అమరావతి వెనుక అమరావతి రోడ్‌లో అభివృద్ధి చెందుతున్న లాడ్జిల వద్ద లేఅవుట్‌లో 49 సెంట్ల APCRDA అప్రూవ్డ్ ప్లాట్లు త్వరలో మెయిన్ రోడ్ ప్రీమియర్ ఓపెన్ ప్లాట్స్ ఉన్నాయి. 81772 85555.

PROPERTY FOR SALE

GENERAL

Sale Commercial Building 252 చ.గజాలలో మారీస్‌పేట, తెనాలి ఇవాన్ పోలీస్‌స్టేషన్ దగ్గర. Ph: 9908650069

TO LET

2BHK Semi Furnished East Facing Flat for Rent At Lotus Landmark, Block 4, 1st Floor Kedareshwarapeta, VJA. Preferences to Govt./Bank Employees with Family. Ph: 70930 46666.

COMMERCIAL

గుంటూరు అరండల్‌పేట 5/3 వ లైన్ మెయిన్ ట్రాన్స్‌పోర్ట్ పక్కన గ్రౌండ్ ఫ్లోర్ 1500 చ.అ. మొత్తంగా లేదా 2 పోర్షన్లుగా అద్దెకు కలదు. 73866 51999, 91549 62777.

JOBS

Off Asst. Male, MS Office, Office Work DTP, Tally Invoice Etc 3-5 Yrs exp., Salary 15-18K. Time: 10 am to 9 pm, Arundelpet, Guntur. 99480 84005.

Wanted B-Pharmacy or D-Pharmacy Candidates to work in a Pharmacy in Guntur City. PCI Certificate Registration Mandatory. 63009 75241.

Urgently Hiring Female Telecallers with Good Communication Skills, Freshers/ Experienced. Inter & above, Naidupeta, Guntur. 80094 85611.

ఇంటి వద్ద నుండి పనిచేయండి. అదనపు ఆదాయం పొందండి. గృహిణులు, విద్యార్థులు, ఉద్యోగులు, రిటైర్డ్ పర్సన్స్, వ్యాపారస్తులు సంప్రదించండి. ✆ 98082 22085.

ఓమ్ని హోటల్‌కి సౌత్ ఇండియన్ / చైనీస్ / బిర్యానీ మాస్టర్లు / సప్లయర్స్ / సర్వర్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం 20K. ✆ 89776 39662, 89776 39663.

కంప్యూటర్ అనుభవజ్ఞులైన స్టాఫ్ - 2 కావలెను. Q: ఖ్రీ M.S.Office, Tally. పెదకాకాని ఆఫీసుకు ఇంగ్లీష్, తెలుగు, టైపింగ్ తెలిసిన వారికి ప్రాధాన్యత. ✆ 95633 83556.

ప్లేస్‌మెంట్ అసోసియేషన్‌లో పని మేనేజర్ తెలుగు మరియు ఇంగ్లీష్ భాష నందు అనుభవం ఉన్న టీచ్ అర్హత గలవారికి అవకాశం కలదు. మరియు మహిళ వెంట్రక్ హాల్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్ కావలెను. 99064 20777.

బాపట్లలోని ప్రముఖ కన్స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు కెమిస్ట్రీ ఆఫీస్ మేనేజర్ (స్త్రీ/పు) మరియు అకౌంటెంట్ & ఆఫీస్ బాయ్ (స్త్రీ/పు) కావలెను. సంప్రదించండి 88866 08899, 88866 58899.

గుంటూరులోని ప్రముఖ పిల్లల హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన 1) స్టాఫ్‌నర్స్, 2) ICU Staff, 3) Duty Doctor, 4) ఫ్లోర్ మేనేజర్, 5) ల్యాబ్ టెక్నీషియన్ 6) P.R.O కావలెను. 98481 54623.

ఆఫీసులో పనిచేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సూపర్‌వైజర్లు, అకౌంటెంట్లు కావలెను. సంప్రదించవలసిన: Ph: 97046 67266.

Adine Charitable Trust లో పనిచేయుటకు జిల్లాలోని మండలాలకు ఆఫీసర్ కాడ్ స్టాఫ్ కావలెను. ఆసక్తి ఉన్నవారు 80199 31254 కి కాల్ చేయగలరు.

విజన్ ఆటోమోటివ్స్ టాటా ఆటో షోరూం గుంటూరు బ్రాంచ్, తెనాలి, నరసరావుపేట, పిడుగురాళ్ళ మంగళగిరి నందు బ్రాంచ్ మేనేజర్స్ - 5, సేల్స్ మేనేజర్స్ - 6, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ - 25 కావలెను. సంప్రదించండి 77999 09005, 77999 09054. Email: visionauto.guntur@gmail.com.

FACULTY/ TEACHERS

టీచర్లు కావలెను. 6th - 9th EM ట్యూషన్ చెప్పడానికి సైన్స్ బోధించుటకు అర్హత, అనుభవము కలిగిన పార్ట్/ ఫుల్ టైం టీచర్ మరియు డిగ్రీ అర్హత కలిగిన మేల్ సూపర్‌వైజర్లు వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. విశ్వజ్యోతి పబ్లిక్ స్కూల్, 1 లైను, అచ్యుత నగర్ కాలనీ, మంగలగిరి రోడ్డు, గుంటూరు -3. Ph: 93941 01357.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డులు కావలెను. ప్రముఖ కార్పొరేట్ కంపెనీ వారి ఆఫీసు మరియు షోరూం (గుంటూరు/ పేరేచర్ల) నందు అనుభవం, బాధ్యత కలిగిన చురుకైనవారు ఆకర్షణీయమైన జీతం+ వసతి. పెన్షనర్లు కూడా సంప్రదించవచ్చు. ఫోన్: 88866 21040.

గుంటూరు ఆటోనగర్ సమీపంలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ సిబ్బంది కావలెను. జీతం 15,000/- (PF & ESI) ఉండు. ఫోన్ నెం: 63031 72601, 95570 51166.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బులు వసూలు చేయరాదు. డబ్బులు వసూలు చేసే ప్రకటనకర్తలను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

బ్రాయిలర్ ధరలు
(కిలో ధర రూపాయల్లో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 108, రిటైల్ ధర - 130, చికెన్ విత్‌స్కిన్ - 189, చికెన్ స్కిన్‌లెస్ - 215.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -108 రిటైల్ ధర 130 చికెన్ విత్ స్కిన్ - 189, చికెన్ స్కిన్‌లెస్ - 215.
ఉభయగోదావరి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 111, 130, 130 చికెన్ విత్ స్కిన్ - 200 చికెన్ స్కిన్‌లెస్ - 230

నెక్ సూచించిన కోడిగుడ్డు ధర

ఆరోజు నెక్ విజయవాడ జోన్ హోల్‌సేల్ ఫ్లైయర్ లైన్ ఫారం గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 585 (ఆరు & నెల్లూరు సమీకరణ రేటు) ★ నెక్ విజయవాడ ఫారం పేట కేజీ ధర లేదా రూ.88/-.

మోసపోయిన శనగ రైతులను ఆదుకోవాలి

రూ.1.10 కోట్లు నగదు రికవరీ చేయాలంటూ వినతి

తహసీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధిత రైతులు

యద్దనపూడి, న్యూస్‌టుడే: శీతల గిడ్డంగుల్లో పండించిన పంట ఉత్పత్తులను కొనుగోలు చేసి రోజులు గడుస్తున్నా నగదు చెల్లించకుండా మోహం చాటేసిన వ్యాపారి నుంచి తమ కుటుంబాలను ఆదుకోవాలంటూ పలువురు రైతులు అధికారుల వద్ద వాపోయారు. మండలంలోని యద్దనపూడి, పూనూరు, గన్నవరం, చింతలపల్లిపాడు గ్రామాలకు చెందిన పలువురు రైతుల నుంచి పెద్ద మొత్తంలో గోగులనాగరాజు శనగలను కొనుగోలు చేసి నగదు చెల్లించకుండా మోసగించినట్లు శుక్రవారం తహసీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. చిలకలూరిపేట, మార్టూరు ప్రాంతంలోని చిలకలూరిపేట శీతలగిడ్డంగి, యలవర్తి కోల్డ్ స్టోరేజలలో భద్రపరుచుకున్న 14 మంది రైతుల నుంచి రూ.1.10కోట్లు విలువచేసే శనగ పంట ఉత్పత్తులను కొనుగోలు చేసి డబ్బు ఇవ్వకుండా మోసగించారంటూ వారంతా అధికారి వద్ద వాపోయారు. సంబంధిత రైతులు కేసు పెట్టినా ఎలాంటి విచారణ చేపట్టకుండా మోసగించిన వ్యాపారిని పోలీసులు వదిలేశారంటూ వారు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమను ఆదుకోవాలని మోసగించిన నాగరాజు నుంచి నగదు రికవరీ చేయాలని కోరారు. బాధిత రైతులు పెరవలి శ్రీనివాసరావు, గొట్టిపాటి వెంకట్రావు, కర్లపూడి సుబ్బారావు, విజయలక్ష్మి, ప్రత్తిపాటి శ్రీనివాసరావు, హనుమంతరావు, ఆత్తోట శ్రీనివాసరావు, సీఐటీయూ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల హనుమంతరావులు పాల్గొన్నారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉపోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
సువ్వా చేవా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజ్ స్టైల్	సా. 5 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008538017

చికిత్స పొందుతూ ఆర్టీసీ మెకానిక్ మృతి

శామ్యూల్ (పాత చిత్రం)

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బంగం శామ్యూల్ (45) శుక్రవారం ఉదయం మృతి చెందారు. మండల పరిధిలోని నందిరాజుతోట సమీపంలో నల్లమడ వాగు పైవంతెన వద్ద ఈనెల 2న సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇతను తీవ్ర గాయాలపాలైన సంగతి తెలిసిందే. కర్లపాలెం మండలం పేరలిపాడు గ్రామానికి చెందిన శామ్యూల్ ఉద్యోగరీత్యా కుటుంబ సభ్యులతో కలిసి హైదర్‌పేటలో నివాసం ఉండేవాడు. మృతుడికి భార్య సునీత, ఇద్దరు కుమార్తెలు ఉండగా పిల్లలకు గతంలోనే వివాహాలు అయ్యాయి. శవపంచనామా నిర్వహించి భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు గ్రామీణ ఎస్సై ఎం.శ్రీనివాసరావు తెలిపారు. శామ్యూల్ మృతి కార్మిక ఉద్యమానికి తీరనిలోటని సీఐటీయూ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సీహెచ్ మజిలాల్, మజుందార్ నివాళులర్పించారు. సీఐటీయూ పట్టణ కార్యదర్శిగా పనిచేస్తున్న శామ్యూల్ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే కార్మికుల సమస్యల పరిష్కారానికి విశేషంగా పోరాడారని కొనియాడారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి గంగయ్య, కృష్ణమోహన్, కె.శరత్, బి.తిరుమలరెడ్డి, ఎస్.కోటేశ్వరరావు, బుచ్చిరాజు తదితరులు ఉన్నారు.